క్లుప్తంగా

భక్తిశ్రద్ధలతో కార్తీక పూజలు

సి.బెళగల్: మండల కేంద్రం సి.బెళగల్‌తోపాటు గ్రామాల్లోని శివాలయాల్లో మంగళవారం భక్తిశ్రద్ధలతో భక్తులు కార్తీక పూజలు చేశారు. మొదటి రోజు భక్తులు వేకువ జామునే పుణ్య స్నానాలు ఆచరించి ఆలయాలకు చేరుకుని పూజలు నిర్వహించారు. స్థానిక శ్రీరాజ రాజేశ్వరి దేవాలయం, ఈశ్వర దేవాలయం, పార్వతీ అమ్మవారి ఆలయం, పోలకల్‌లోని శ్రీ చెన్న సోమేశ్వరస్వామి దేవాలయం, కంబదహాల్, ముడుమాల, కె.సింగవరం, కొత్తకోట తదితర గ్రామాలలోని శివాలయాలలో భక్తులు దూప, దీప నైవేద్యం సమర్పించి అభిషేకాలు చేశారు.

మాజీ డీఐజీ అంత్యక్రియల్లో పాల్గొన్న ఎమ్మెల్యే



మాజీ డీఐజీ కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే కాటసాని

పాణ్యం: మండల కేంద్రానికి చెందిన మాజీ ఏసీబీ డీఐజీ డి.రామక్రిష్ణయ్య(67) అనారోగ్యంతో మృతి చెందారు. మంగళవారం సాయంత్రం నిర్వహించిన అంత్యక్రియలకు ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి, నంద్యాల జిల్లా అడిషినల్ ఎస్పీ వెంకటరాముడు, పలువురు పోలీసు అధికారులు, ప్రజాప్రతినిధులు హాజరయ్యారు. మాజీ డీఐజీ సతిమణి రమణమ్మను కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే పరామర్శించారు.

విద్యుత్ ప్రమాదంలో రైతుకు గాయాలు

గూడూరు రూరల్: స్థానిక పోలీసు స్టేషనల పరిధిలోని రేమట గ్రామంలో పొలానికి వెళ్తున్న రైతు వెంకటేశ్వర్లు ప్రమాదవశాత్తు మంగళవారం విద్యుత్ ప్రమాదానికి గురయ్యాడు. రేమట నుంచి ఉల్చాలకు వెళ్లే పొలం రస్తాలో విద్యుత్ తీగలు కిందకు వేలాడుతున్నాయి. మంగళవారం ఉదయం రైతు వెంకటేశ్వర్లు పొలానికి వెళ్తుండగా ప్రమాదవశాత్తు తలకు విద్యుత్ తీగెలు తగిలాయి. దీంతో ఆయన అక్కడికక్కడే కుప్పకూలాడు. గమనించిన రైతులు కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన ఏఎస్ఐ అంజనేయులు విచారణ చేపట్టారు.

ఆకాశదీప దర్శనం.. పుణ్యప్రదం

గడివేముల: కార్తీక మాసంలో శివాలంలో ఏర్పాటు చేసే ఆకాశదీపాన్ని దర్శించుకోవడం ఎంతో పుణ్యఫలమని భోగేశ్వరాలయ ప్రధానార్చకులు శ్యాంసుందర్‌శర్మ తెలిపారు. కార్తీక మాసం ప్రారంభం సందర్భంగా మంగళవారం దక్షిణకాశీగా పేరుగాంచిన దుర్గా భోగేశ్వరాలయంలో ఆకాశదీపాన్ని ఏర్పాటు చేశారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు స్వామి, అమ్మవార్లను దర్శించుకుని కార్తీక దీపాలు వెలిగించారు. సాయంత్రం స్వామివారి ఉత్సవమూర్తులకు గడిగరేవుల గ్రామంలో గ్రామోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో ఈఓ చంద్రశేఖర్‌రెడ్డి, చైర్మన్, ఐసాని సునీల్‌కుమార్‌రెడ్డి, ధర్మకర్త పరమేశ్వర రెడి పాల్గొన్నారు.

గార్గేయపురంలో గ్రంథాలయం ప్రారంభం



లైబ్రరీని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్

కర్నూలు సిటీ: గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా మంగళవారం కర్నూలు మండల పరిధిలోని గార్గేయపురం గ్రామంలో గ్రంథాలయాన్ని ఎమ్మెల్యే డాక్టర్ జరదొడ్డి సుధాకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ లైబ్రరీలు జ్ఞానాన్ని పెంచుకునేందుకు ఉపయోగపడుతాయన్నారు. ప్రతి ఒక్కరూ లైబ్రరీకి వెళ్లడం అలవాటు చేసుకోవాలని సూచించారు. అనంతరం గ్రామంలోని ఎంపీయూపీ స్కూల్‌లో జరిగిన బాలల దినోత్సవ వేడుకల్లోను పాల్గొని జవహర్‌లాల్ నెహ్రూ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం స్కూల్ పిల్లలతో కొద్దిసేపు ఎమ్మెల్యే ముచ్చటించారు. పిల్లలకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనాన్ని అందించాలని టీచర్లకు సూచించారు.

గ్రంథాలయలను సద్వినియోగం చేసుకోండి

సి.బెళగల్: గ్రంథాలయలను ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సి.బెళగల్ పశు వైద్యుడు ప్రవీన్‌కుమార్ తెలిపారు. మండల కేంద్రం సి.బెళగల్‌లో మంగళవారం గ్రంథాలయ వారోత్సవాలను గ్రంథాలయ నిర్వహకులు వెంకటరమణతో కలిసి ఆయన ప్రారంభించారు.

గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభం

పాణ్యం: గ్రంథాలయ వారోత్సవాలను పురస్కరించుకుని స్థానిక గ్రంథాలయంలో బాలల దినోత్సవాన్ని నిర్వహించారు. చిన్నారులకు కుర్చీల పోటీలు నిర్వహించి బహుమతులు అందించారు. ఎంపీపీ ఉసేన్‌బీ మాట్లాడుతూ స్వాతంత్ర్యానంతరం దేశ మొదటి ప్రధానిగా పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ ఆర్థిక, ప్రజాస్వామ్యానికి గట్టి పునాదులు వేశారన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ మేకల పల్లవి, పశుసంవర్ధక శాఖ ఏడీఏ కమలాకర్, వైస్ ఎంపీపీ పార్వతమ్మ, ఎంఈఓ కోటయ్య, గ్రంథాలయ అధికారిణి భాగ్యలక్ష్మి పాల్గొన్నారు.

ప్రతి హామీని నెరవేర్చిన ఘనత జగనన్నదే

- ప్రజల ఇంటి ముంగిటకే సంక్షేమ పథకాలు
- ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్



కోడుమూరులో సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్, నాయకులు

కోడుమూరు రూరల్: ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చిన ఘనత సీఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని కోడుమూరు ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్ అన్నారు. మంగళవారం కోడుమూరులోని గ్రామ సచివాలయం-3లో ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్ ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమాన్ని నిర్వహించారు. నాలుగున్నరేళ్లలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు, సీఎం జగన్ చేసిన మేలును ప్రజలకు వివరించడంతో పాటు, 33 సంక్షేమ పథకాల ద్వారా ప్రజలు ప్రత్యక్షంగా, పరోక్షంగాను లబ్ధి పొందిన వివరాల బోర్డును అధికారులు, వైఎస్సార్‌సీపీ నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా గ్రామ సచివాలయాలు, వలంటరీ వ్యవస్థ ద్వారా ప్రతి పేదవాడి ఇంటి ముంగిటకే ప్రభుత్వం నేరుగా సంక్షేమ ఫలాలను అందజేస్తోందన్నారు. సీఎం వైఎస్.జగన్ మోహన్‌రెడ్డి నాలుగున్నరేళ్ల పాలన, గతంలో చంద్రబాబు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా సాగించిన పాలనకు ఉన్న వ్యత్యాసాన్ని గమనించాలని ఎమ్మెల్యే ప్రజలు సూచించారు. ప్రభుత్వం పేద ప్రజలకు సంక్షేమ పథకాలను అందజేస్తుంటే సోమరులను చేస్తున్నారని చంద్రబాబు, పవన్‌కల్యాణ్, ఎల్లోమీడియాతో కలిసి ఆరోపణలు చేస్తున్నారని ఎమ్మెల్యే విమర్శించారు. అనంతరం ఎమ్మెల్యే డా.సుధాకర్ స్థానిక నాయకులతో కలిసి వైఎస్సార్ సీపీ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో మార్కెట్‌యార్డు వైస్ చైర్మన్ భీమిరెడ్డి, ఎంపీడీఓ చంద్రశేఖర్, సర్పంచ్ మధుసూదన్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ లీగల్ సెల్ ఇన్‌చార్జ్ లాయర్ ప్రభాకర్, స్థానిక నాయకులు మధుమోహన్ రెడ్డి, అద్దుగల రాజశేఖరరెడ్డి, ప్రతాప్‌రెడ్డి, బలరాం, మధు, కొలుట్ల, జయన్న, రమణారెడ్డి, అయ్యప్ప, పాపిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమం – అభివృద్ధి జగనన్న తోనే సాధ్యం

గూడూరు: ప్రజా సంక్షమం, అభివృద్ధి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే సాధ్యమని ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్ అన్నారు. మంగళవారం పట్టణంలోని సచివాలయం-3 పరిధిలో 'ఆంధ్ర ప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే' కార్యక్రమం ఎమ్మెల్యే ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ సచివాలయం-3 పరిధిలో సీఎం జగనన్న ప్రవేశ పెట్టిన వివిధ సంక్షేమ పథకాల ద్వారా ప్రత్యక్ష, పరోక్షంగా పేదలకు నగదు బదిలీ ద్వారా రూ.22,46,58,410 లబ్ధి చేకూరిందన్నారు. అనంతరం ఆయన సచివాలయంలో సంక్షేమ పథకం బోర్డును ఆవిష్కరించారు. అదేవిధంగా వైఎస్సార్‌సీపీ జెండాను కూడా ఆవిష్కరించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ గౌడ్, మున్సిపల్ చైర్మన్ జులుపాల వెంకటేశ్వర్లు, వైస్ చైర్మన్‌లు పీఎస్ అస్లామ్, బోయ లక్ష్మన్న, పట్టణ సచివాలయాల కన్వీనర్ ఎల్.వెంకటేశ్వర్లు, వైఎస్సార్సీపీ పట్టణ అధ్యక్షుడు జే.ఆబేల్, కౌన్సిలర్లు బజారి, ఖలీల్, విజయుడు, మద్ది, కో–ఆప్షన్ మెంబర్ పి.రామాంజనేబులు, మదార్, దౌల, నాయకు లు జిలానీ, మునుగాల సర్పంచ్ రామాంజనేయు లు, పత్తి రంగడు, సుభాకర్, ప్రవీణ్, కాంతారెడ్డి, ఎల్లాగౌడ్, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సుధాకర్

పేదల ఆర్థికాభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

గూడూరు రూరల్: పేదల ఆర్థికాభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని, ఆ దిశగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అర్హతే ప్రామాణికంగా కుల,మతాలు, పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు వర్తింపజేస్తున్నారని కోడుమూరు ఎమ్మెల్యే సుధాకర్ పేర్కొన్నారు. గూడూరు పట్టణంలోని మూడవ వార్డులో మంగళవారం ఏపీకి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమాన్ని ఎమ్మెల్యే నిర్వహించారు. ఆ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందన్నారు. పేదరిక నిర్మూలనకు అనేక సంక్షేమ పథకాలను అమలు చేసి అందిస్తున్నామన్నారు. అనంతరం వైఎస్సార్‌సీపీ జెండాను ఆయన ఆవిష్కరించారు. కార్యక్రమంలో చైర్మన్ జె.వెంకటేశ్వర్లు, వైస్ చైర్మర్లు పీఎస్ అస్లాం, లక్ష్మన్న మాజీ జెడ్పీటీసీ ఎల్ వెంటేశ్వర్లు, పట్టణ కన్వీనర్ అబేలు, ఖలీల్, విజయుడు, మద్దిలేటి, బజారి, రామాంజనేయులు, మదర్, దౌల తదితరులు పాల్గొన్నారు.

- **అవినీతి రహిత పాలన జగనన్నతోనే సాధ్యం**

కర్నూలు సిటీ: అవినీతి రహిత పాలన ఒక్క సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే సాధ్యమని కోడుమూరు ఎమ్మెల్యే డా.జరదొడ్డి సుధాకర్ చెప్పారు. మంగళవారం కర్నూలు రూరల్ మండల పరిధిలోని పసుపుల గ్రామంలో జరిగిన ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే? కార్యక్రమానికి ఎమ్మెల్యేతో పాటు, ఎంపీపీ డి.వెంకటేశ్వరమ్మ హాజరయ్యారు. గ్రామంలో వైఎస్సార్‌సీపీ జెండాను ఎగురవేసిన వారు సచివాలయంలో సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రజలను ఉద్దేశించి ఎమ్మెల్యే ప్రసంగించారు. పార్టీలు, కుల,మతాలకు అతీతంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందజేసిన ఘనత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. గత టీడీపీ ప్రభుత్వంలో జన్మభూమి కమిటీ సభ్యులు పేదలను దోచుకున్నారని ఆరోపించారు. తెలుగు దేశం పార్టీ నాయకులు పేదలకు ఇంగ్లిష్ మీడియం చదువులు అందకూడదనే ఉద్దేశంతోనే కోర్టుల్లో కేసులు వేశారన్నారు. వైద్య, విద్య, వ్యవసాయ రంగాలకు సీఎం జగనన్న అత్యధిక ప్రాధానతనిచ్చారని, విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చారని వివరించారు. సచివాలయ, వలంటీర్ వ్యవస్థల సేవలను ఇతర రాష్ట్రాలు సైతం అభినందిస్తున్నాయన్నారు. అయితే చంద్రబాబు సచివాలయం, వలంటరీ వ్యవస్థలను కించపరిస్తూ మాట్లాడిన తీరును ఎవ్వరూ మరిచిపోలేదన్నారు. ప్రస్తుతం మాటమారుస్తూ కొనసాగిస్తామంటూ టీడీపీ నాయకుల మాటలు సచివాలయ, వలంటీర్ వ్యవస్థల పనితీరుకు నిదర్శనమన్నారు.



సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే సుధాకర్, ఎంపీపీ వెంకటేశ్వరమ్మ

పసుపుల గ్రామానికి రూ.25.38కోట్లు లబ్ధి

పసుపుల గ్రామానికి ప్రభుత్వం అమలు చేసిన వివిధ సంక్షేమ పథకాల ద్వారా రూ.25,38,98,898 ప్రత్యక్ష, పరోక్ష నగదు బదిలీ ద్వారా ప్రజల ఖాతాల్లో జమ అయ్యాయని ఎమ్మెల్యే డా.జరదొడ్డి సుధాకర్ తెలిపారు. సంక్షేమ పథకాలను క్రమబద్ధంగా అమలు చేసేందుకు సీఎం వై.ఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రత్యేకంగా క్యాలెండర్‌ను తయారు చేయించి అమలు చేస్తున్నారని గుర్తు చేశారు. కార్యక్రమంలో వైసీపీ మండల కన్వీనర్ మహబూబ్ బాషా, మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షులు డి.వాసు, నూతన పల్లె ఎంపీటీసీ కృష్ణ, సూదిరెడ్డి పల్లె క్రిష్ణ, చాంద్‌బాషా, శివన్న, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

- **అర్హులందరికీ నేరుగా సంక్షేమ పథకాలు**



సంక్షేమ బోర్డును ఆవిష్కరిస్తున్న జేసీఎస్ మండలకన్వీనర్ సీబీ తులసిరెడ్డి, సర్పంచ్ రోజా

సి.బెళగల్: ప్రభుత్వం సంక్షేమ పథకాలను అర్హులందరికీ నేరుగా అందజేస్తున్న ఘనత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానికే దక్కిందని జేసీఎస్ మండల కన్వీనర్ సీబీ తులసిరెడ్డి అన్నారు. మంగళవారం సి.బెళగల్ మండలంలోని చింత మానుపల్లె గ్రామ సచివాలయంలో సర్పంచ్ రోజా అధ్యక్షతన జరిగిన వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమానికి సీబీ తులసిరెడ్డి ఎమ్మెల్యే హాజరై సచివాలయం పరిధిలోని ప్రజలకు అందించిన పథకాలను వివరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామానికి రూ.11,05,91,139 ప్రభుత్వం సంక్షేమ పథకాల ద్వారా అర్హులైన ప్రజలకు అందజేయడం జరిగిందన్నారు. ప్రజల వద్దకే పాలన కొనసాగించేందుకు మరోమారు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని ఆశీర్వాదించాలని సర్పంచ్ రోజా గ్రామస్తులను కోరారు. అనంతరం సచివాలయంలో సంక్షేమ పథకాల బోర్డును, వైఎస్సార్‌సీపీ జెండాను వారు ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యురాలు రంగమ్మ, ఈఓఆర్డీ సందీప్, గృహ సారథులు రఘురెడ్డి, రామచంద్రరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేడు బురాన్‌దొడ్డిలో వై ఏపీ నీడ్స్ జగన్

సి.బెళగల్ మండల పరిధిలోని బురాన్‌దొడ్డి –1లో గ్రామ సచివాలయంలో బుధవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జేసీఎస్ మండల కన్వీనర్ సీబీ తులసిరెడ్డి ప్రకటనలో పేర్కొన్నారు. సాయంత్రం 4.30 గంటలకు కార్యక్రమం ప్రారంభవుతుందని, ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్ హాజరు అవుతున్నారన్నారు. ప్రజలు, సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు తరలిరావాలని పిలుపునిచ్చారు.

జగనన్నను మరోసారి ముఖ్యమంత్రిని చేసుకుందాం



పార్టీ జెండాను ఆవిష్కరిస్తున్న దృశ్యం

ఓర్వకల్లు: జగనన్నను మరోసారి ముఖ్యమంత్రిని చేసుకుందామని వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు శ్రీరెడ్డి చెన్నారెడ్డి అన్నారు. మంగళవారం గుట్టపాడు సచివాలయంలో 'ఏపీకి జగనే ఎందుకు అవసరం' కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా పార్టీ కార్యాలయం వద్ద పార్టీ జెండాను ఆవిష్కరించారు. ప్రజల వద్దకు వెళ్లి నాలుగున్నరేళ్లలో అందించిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కుల, మత, రాజకీయాలకు అతీతంగా ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందజేసిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని 2024లో మరోసారి గెలిపించుకోవాలని ప్రజలకు సూచించారు. కార్యక్రమంలో జేసీఎస్ మండల కన్వీనర్ లోటర్ బాషా, ఈఓఆర్‌డీ సుబ్బరాయుడు, గ్రామ నాయకులు లక్ష్మికాంతారెడ్డి, పెద్ద అయ్యపురెడ్డి, మహేశ్వరరెడ్డి, శంకర్‌రెడ్డి, సచివాలయ కన్వీనర్లు నాగార్జునరెడ్డి, సావిత్రి, మద్దయ్య పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే జగనన్న లక్ష్యం

గడివేముల: ప్రజా సంక్షేమమే జగనన్న లక్ష్యమని జెడ్పీటీసీ సభ్యుడు ఆర్‌బీ చంద్రశేఖర రెడ్డి, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ శివరామి రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ పోగుల చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని బిలకలగూడూరు గ్రామంలో పల్లెకు పోదాం కార్యక్రమాన్ని నిర్వహించారు. జెండాను ఆవిష్కరించి, సంక్షేమ పథకాల డ్యాస్ బోర్డును విడుదల చేశారు. జగనన్న ప్రభుత్వంలో సచివాలయ పరిధిలో రూ.30 కోట్ల వరకు నేరుగా లబ్ధిదారుల అకౌంట్లలో జమ అయ్యిందని ప్రజలకు వివరించారు. గతంలో చంద్రబాబు 650 హామీలు ఇచ్చి, అధికారంలోకి వచ్చిన తరువాత తుంగలో తొక్కిన విషయాన్ని గుర్తు చేశారు. పథకాలు సక్రమంగా అమలు కావాలంటే వైఎస్సార్ సీపీ అభ్యర్థులను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ నారాయణ, ఎంపీటీసీ రామస్వామి, నాయకులు రెడ్డి శంకర్ రెడ్డి, గృహసారథులు, వలంటీర్లు పాల్గొన్నారు.



బిలకలగూడూరులో వైఎస్సార్‌సీపీ జెండాను ఎగురవేస్తున్న నాయకులు

మహిళా సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట

- కుడా చైర్మన్ కోట్ల హర్ష

కోడుమూరు: మహిళల సంక్షేమానికి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని కుడా చైర్మన్, నియోజకవర్గ సమన్వయకర్త కోట్ల హర్షవర్దన్ రెడ్డి అన్నారు. మంగళవారం స్నేహ వినాయక కల్యాణ మండపంలో ఇంటర్ నేషనల్ లేబర్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో పొదుపు సంఘాల మహిళలకు ఉపాధి కల్పనపై నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మహిళా సంక్షేమమే ధ్యేయంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారన్నారు. ప్రతి సంక్షేమ పథకానికి సంబంధించి నగదు మహిళల ఖాతాల్లో జమ చేస్తున్నారని గుర్తు చేశారు. ఇంటర్‌నేషనల్ లేబర్ ఆర్గనైజేషన్ సంస్థ అందిస్తున్న శిక్షణను పొదుపు సంఘాల మహిళలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఐఎల్‌ఓ ప్రతినిధి గీతాశ్రీ మాట్లాడుతూ చిన్న చిన్న వ్యాపారాలు చేసుకునే వారితో పాటు, వివిధ రకాల వ్యాపారాలు చేయాలనుకునే పొదుపు సంఘాల మహిళలు ముందుకొస్తే తమ సంస్థ ద్వారా శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యులు రఘునాథ్‌రెడ్డి, సింగిల్‌విండో అధ్యక్షుడు కృష్ణారెడ్డి, మండల ఉపాధ్యక్షుడు విజయ్‌కుమార్‌రెడ్డి, ఉపసర్పంచ్ మాదులు, ఏపీఎం పుష్పావతి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ రమేష్‌నాయుడు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కుడా చైర్మన్ కోట్ల హర్షవర్దన్‌రెడ్డి

చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలి

పాణ్యం: చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని ఎంపీపీ ఉసేన్‌బీ, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు సద్దల సూర్యనారాయణరెడ్డి, దాత సాదుల శ్రీకాంత్‌రెడ్డి సూచించారు. బాలల దినోత్సవం సందర్భంగా మంగళవారం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రముఖ పారిశ్రామిక వేత్త సాదుల శ్రీకాంత్‌రెడ్డి సహకాంతో ఏర్పాటు చేసిన క్రీడా పోటీల్లో 3 నుంచి 5 వ తరగతి బాలబాలికలు దాదాపు 500 మంది పాల్గొన్నారు. వారు క్రీడలు పిల్లల్లో మానిసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయన్నారు. ప్రతి విద్యార్థి క్రీడల పట్ల ఇష్టం పెంచుకునేలా ఉపాధ్యాయులు అవగాహన కల్పించాలన్నారు. అంతకు ముందు జవహర్‌లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం దాత శ్రీకాంత్‌రెడ్డిని సన్మానంచారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ పార్వతమ్మ, సర్పంచ్ మేకల పల్లవి, ఉప సర్పంచ్ పాలం చంద్రశేఖర్‌రెడ్డి, ఎంఈఓలు కోటయ్య, సుబ్రమణ్యం, కో–ఆప్షన్‌ సభ్యులు జాకీర్‌ఉసేన్, మండల కన్వీనర్ కరుణాకర్‌రెడ్డి, సచివాలయాల కన్వీనర్ సుమంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఓర్వకల్లు మండలంలో..

ఓర్వకల్లు: మండలంలోని నన్నూరు గ్రామంలో ఉన్న ఎస్ఆర్ పాఠశాలలో బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. జాతీయ మానవహక్కుల కమిషన్ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు అనీసాపాషా హాజరై మాట్లాడారు. చిన్నారుల భవిష్యత్‌ను ఉత్తమంగా తీర్చిదిద్దాలని ఉపాధ్యాయులకు సూచించారు. అనంతరం పిల్లలకు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

గ్రంథాలయాలలో..

నెహ్రూ జయంత్రి సందర్భంగా నన్నూరు, ఓర్వకల్లు శాఖా గ్రంథాలయాల్లో బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఆయా శాఖల గ్రంథాలయాధికారులు కౌసల్య, హనుమేనాయక్ ఆధ్వర్యంలో పిల్లలకు పుస్తక పఠనంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం ప్రాణేష్‌కుమార్ పాల్గొన్నారు.

పుస్తక పఠనంతోనే విజ్ఞానం

గడివేముల: పుస్తక పఠనంతోనే విజ్ఞానం వస్తుందని జెడ్పీటీసీ సభ్యుడు ఆర్‌బీ చంద్రశేఖరరెడ్డి తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలోని గ్రంథాలయంలో వారోత్సవాల సందర్భంగా బాలల దినోత్సవాన్ని నిర్వహించారు. నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేశారు. కార్యక్రమంలో గ్రంథాలయాధికారి కృష్ణారెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు దేశం నాగేశ్వరరెడ్డి, సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బాలల దినోత్సవం

సి.బెళగల్: మండల పరిధిలోని పాఠశాలలో మంగళవారం బాలల దినోత్సవ వేడుకలను ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. ఆయా స్కూళ్లలో దివంగత ప్రధాని చాచా నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లులర్పించారు. మండల కేంద్రం సి.బెళగల్ కస్తూర్బాలో ఎస్‌ఓ జ్యోతి ఆధ్వర్యంలో సాగిన విద్యార్థినీల నృత్య ప్రదర్శన ఆకట్టుకుంది. సి.బెళగల్ రెగ్యులర్ స్కూల్‌లో హెచ్‌ఎం కిషోర్‌కుమార్, మోడల్ స్కూల్‌లో ప్రిన్సిపాల్ వంశీమోహన్, పీఎంసీ చైర్‌పర్సన్ లక్ష్మిదేవి ఆధ్వర్యంలో బాలల దినోత్సవాన్ని నిర్వహించారు.



క్రీడాకారులతో ప్రజాప్రతినిధులు, అధికారులు



పఠనంపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

పేదల అభివృద్ధే ధ్యేయంగా పాలన

- ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి



సంక్షేమ పథకాల బుక్‌లెట్ అందిస్తున్న ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి

గడివేముల: పేదల అభివృద్ధే ధ్యేయంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి అన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా బుధవారం మండల పరిధిలోని పెసరవాయి గ్రామంలో పర్యటించారు. ఇంటింటికి వెళ్లి ఆప్యాయంగా పలకరించారు. ప్రభుత్వం పథకాల అమలు తీరుపై ఆరా తీశారు. సంక్షేమ ఫలాలు అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. నాలుగున్నరేళ్లలో ప్రభుత్వం ద్వారా పొందిన లబ్ధిని తెలియజేసి, వివరాలతో కూడిన బుక్‌లెట్‌ను అందజేశారు. డ్రైనేజీలు, రోడ్లు, తాగునీటి సమస్యతో పాటు పక్కా ఇళ్లు కావలని పలువురు ఎమ్మెల్యేకు విన్నవించుకున్నారు. స్పందించిన ఆయన వీలనంత త్వరగా సమస్యలకు పరిష్కారం చూపాలని అధికారులకు సూచించారు. అనంతరం ఎస్సీ కాలనీలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని తనిఖీ చేశారు. చిన్నారులకు ప్రభుత్వం అందిస్తున్న పోషకాహారం అందుతున్న తీరును విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. కుల, మత, రాజకీయాలకు అతీతంగా పాలన సాగిస్తున్న ముఖ్యమంత్రి జగనన్నను మరోసారి ఆశీర్వదించాలని ప్రజలను కోరారు.

ఆర్బీకే, హెల్త్ సెంటర్ ప్రారంభం

గ్రామంలో నూతనంగా నిర్మించిన ఆర్బీకే, హెల్త్ సెంటర్‌ను ఎమ్మెల్యే ప్రారంభించారు. సమస్యలు పరిష్కరించేందుకు సచివాలయ, వలంటీరు వ్యవస్థను జగనన్న ప్రవేశపెట్టారన్నారు. సేవలను ప్రతిఒక్కరూ ఉపయోగించుకోవాలని కాటసాని సూచించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు ఆర్‌బీ చంద్రశేఖరరెడ్డి, ఎంపీపీ నాగమద్దమ్మ, పార్టీ వ్యవసాయ విభాగం నంద్యాల జిల్లా అధ్యక్షుడు శిరుప శ్రీనివాసరెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు శివరామిరెడ్డి, తహసీల్దార్ శ్రీనివాసులు, ఎంపీడీఓ శివమల్లేశ్వరప్ప, సింగిల్ విండో చైర్మన్ పోగుల చంద్రశేఖరరెడ్డి, మండల వ్యవసాయ కమిటీ చైర్మన్ పుల్లయ్య, సర్పంచ్ సుంకన్న తదితరులు పాల్గొన్నారు.

ప్రజల వద్దకే పాలన ప్రభుత్వ లక్ష్యం

- సమస్యలు పరిష్కరించేందుకే మీ ముందుకు
- మరోమారు సీఎం వైఎస్ జగన్‌ను ఆశీర్వదించాలి
- గడప గడపకు మన ప్రభుత్వంలో ఎమ్మెల్యే డాక్టర్ జరదొడ్డి సుధాకర్

కర్నూలు సిటీ: ప్రజల వద్దకే పాలన వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ లక్ష్యమని, ఆ దిశగా సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ముందుకు సాగుతున్నారని కోడుమూరు ఎమ్మెల్యే డాక్టర్ జరదొడ్డి సుధాకర్ స్పష్టం చేశారు. ఇందులో భాగంగానే సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని చేపట్టారని, ప్రజలను నేరుగా కలుసుకుని ప్రత్యక్షంగా సమస్యలు తెలుసుకుని పరిష్కరించేందుకు మీ ముందుకు వచ్చామన్నారు. ప్రజల వద్దకే పాలన కొనసాగించేందుకు మరోమారు సీఎం వైఎస్ జగనహన్‌రెడ్డిని నిండు మనసుతో ఆశీర్వాదించాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోరారు. కర్నూలు రూరల్ మండల పరిధిలోని గార్గేయపురం సచివాలయం-1 పరిధిలో మంగళవారం ఎమ్మెల్యే గడప గడపకు మన ప్రభుత్వం నిర్వహించారు. ఎంపీపీ డి.వెంకటేశ్వరమ్మ, జెడ్పీటీసీ ప్రసన్నకుమార్, నాయకులు, అధికారులతో కలిసి ఆయా కాలనీల్లో విస్తృతంగా పర్యటించిన ఎమ్మెల్యేకు మహిళలు ఘనంగా స్వాగతం పలికారు. పూల వర్షం కురిపిస్తూ హారతులు పడుతూ మహిళలు స్వాగతించారు. ప్రతిఒక్కరినీ పలుకరిస్తూ... సమస్యలపై ఆరా తీస్తూ ఎమ్మెల్యే ముందుకు సాగారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు వివరించడంతోపాటు సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆయా కుటుంబాలకు ప్రభుత్వం నుంచి వర్తించిన వివరా ల బుక్‌లెట్‌లను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు వర్తించాయన్నారు. పార్టీలు, కులమతాలకు అతీతంగా అర్హులందరికీ ప్రభుత్వ ఫలాలు అందజేసిన ఘనత సీఎం జగనన్నకే దక్కిందన్నారు. అర్హత ఉండికూడా సంక్షేమ పథకాలు వర్తించిన పేదలు ఉంటే సచివాలయాల్లో దరఖాస్తు చేసుకోవాలని, న్యాయం జరగుతుందని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో సర్పంచ్ సోమేశ్వరమ్మ, ఉప సర్పంచ్ కౌసిక్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్లు వినయ్‌కుమార్ రెడ్డి, ఎల్ల నాగిరెడ్డి, విజిలెన్స్ మానిటరింగ్ సభ్యులు రవిశాస్త్రీ, మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షులు డి.వాసు, మాజీ సర్పంచ్ యేసేపు, స్థానిక నాయకులు రామకృష్ణ, శేఖర్, శీను, శివరాముడు తదితరులు పాల్గొన్నారు.



సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ జరదొడ్డి సుధాకర్

మండల అభివృద్ధికి కృషి చేయండి



మాట్లాడుతున్న ఎంపీపీ బోయ శారద

కల్లూరు: మండల అభివృద్ధికి కృషి చేయాలని ఎంపీపీ బోయ శారద అధికారులకు సూచించారు. మండల పరిషత్ కార్యాలయ సమావేశ భవనంలో మంగళవారం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ముందుగా ఇటీవల మరణించిన జెడ్పీటీసీ ఆల ప్రభాకర్‌రెడ్డి ఆత్మకు శాంతి చేకూరాలని రెండు నిమిషాలు మౌనం పాటించారు. అనంతరం మండల అధికారులు తమ శాఖల ప్రగతి నివేదికలు చదివి వినిపించారు. వైఎస్సార్ హెల్త్ సెంటర్‌లో సిబ్బంది ఉండటం లేదని కే.మార్కాపురం సర్పంచ్ గణమద్దిలేటి, జల్‌జీవన్ మిషన్ కింద ఇంటింటికి కుళాయి కన్షెన్ ఇవ్వాలని చిన్నటేకూరు సర్పంచ్ లక్ష్మన్న, ఎంపీటీసీ సామన్న సభ దృష్టికి తీసుకువచ్చారు. అనంతరం ఎంపీపీ మాట్లాడుతూ సభలో సభ్యులు లేవనెత్తిన సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆయా శాఖల అధికారులకు సూచించారు. సమావేశంలో ఎంపీడీఓ జీవీ రమణమూర్తి, కర్నూలు వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ మీది వేముల ప్రభాకర్‌రెడ్డి, ఏపీఎం శ్రీనివాసగౌడ్, ఎంపీటీసీ మునిస్వామి తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

కల్లూరు: అర్హులందరికీ సంక్షేమ పథకాల అందుతున్నాయని కల్లూరు అర్బన్ క్లస్టర్-2 కన్వీనర్, కార్పొరేటర్ సాన శ్రీనివాసులు అన్నారు. మంగళవారం కల్లూరులోని 85వ వార్డు సచివాలయం పరిధిలో ఏపీకి జగనే ఎందుకు కావాలనే కార్యక్రమం నిర్వహించారు. కల్లూరు అర్బన్ జేసీఎస్ ఇన్‌చార్జ్ ఏ.హనుమంతురెడ్డి, స్థానిక కార్పొరేటర్ నరసింహులు హాజరయ్యారు. సచివాలయం వద్ద సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించారు. మరోసారి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ఆదరించాలని ప్రజలను కోరారు. అనంతరం కల్లూరు పశు వైద్యశాల సమీపంలో వైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కరించారు.

బస్తిపాడులో..

కల్లూరు: వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంతోనే పేదల ఆర్థికాభివృద్ధి సాధ్యమని కేడీసీసీ బ్యాంక్ డైరెక్టర్ కేవీ రమణారెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు ఈశ్వరయ్య, జేసీఎస్ కన్వీనర్ ఇన్‌చార్జ్ కేశవరెడ్డి అన్నారు. మంగళవారం బస్తిపాడు గ్రామ సచివాలయంలో ఆంధ్రప్రదేశ్‌కు జగనన్నే ఎందుకు కావాలంటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజేశారు. గ్రామంలో వైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ నాగేశ్వరరావు, కార్పొరేటర్లు నారాయణరెడ్డి, లక్ష్మికాంతరెడ్డి పాల్గొన్నారు.